**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 06.04.2025** **సమయం :18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ విచారణ సందర్భంలో తాను స్వయంగా హాజరవుతానని, ఈ అంశంలో న్యాయవాదులకు అధికారులు పూర్తి సహకారం అందించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
2. రాష్ట్రంలో జాతీయ రహదారి ప్రాజెక్టులకు భూసేకరణ సత్వరం పూర్తి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.
3. హైదరాబాద్ కు చెందిన సిఎస్ఐఆర్ సంస్థలు ఔషధ ఆవిష్కరణ, జెన్యు సంబంధిత నిర్ధారణలో, ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నాయని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ప్రశంసించారు.
4. శ్రీరామ నవమి పండుగను ఈ రోజు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

……………………………………………

**RAM NAVAMI**

తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు శ్రీరామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాలలో ఎనిమిదవ అవతారంగా రాముడు జన్మించిన రోజు ఇది. చైత్రమాసం తొమ్మిదో రోజున ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజునే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. ప్రభాత సమయంలో తిరువారాధన,

మంగళ స్నానం, అభిషేకం జరుగుతాయి. పగలు 12 గంటలకు అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం, తలంబ్రాల వేడుక కనువిందు చేస్తుంది. భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు సాగిన కళ్యాణ ఘట్టాన్ని వేలాదిమంది ప్రత్యక్షంగానూ, లక్షలాది మంది టెలివిజన్ ప్రసారం ద్వారానూ వీక్షించారు. భక్త రామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయాన్ని అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీ సమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి ఆర్ నాయుడు కూడా టిటిడి తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

PTC-BKGM

**CM-MEAL**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, తాళ్ళగొమ్మూరు లో సన్నబియ్యం లబ్ధిదారు బి.శ్రీనివాస్ ఇంట్లో సకుటుంబంగా భోజనం చేశారు. శ్రీనివాస్ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తోన్న బియ్యం నాణ్యతను గురించి, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకం గురించి అడిగారు.

PTC-BKGM

**LAC**

ఈ నెల 23 న జరిగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం, బిజెపి పోటీపడుతున్నాయి. అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ ఈ ఎన్నికకు దూరం ఉండటంతో ఎంఐఎం, బిజెపి ల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెంది, బిజెపి అభ్యర్థి ఎన్.గౌతంరావు పోటీ చేస్తున్నారు.

DESK

## KISHAN –LETTER

రాష్ట్రంలో జాతీయ రహదారి ప్రాజెక్టులకు భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి  కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ముఖ్యమంత్రికి ఒక లేఖ రాస్తూ... తెలంగాణ ఏర్పాటు తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 2 వేల 5వందల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించిదని తెలిపారు. మరో 2 వేల 5వందల కిలోమీటర్ల జాతీయ రహదారి ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో కలిపి 691.52 కిలోమీటర్ల మేర 16 జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ అవసరం వున్నదని కేంద్రమంత్రి తెలిపారు. 12 వేల 619 కోట్ల 27 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టులకు 1550 హెక్టార్ల మేర భూమి సేకరించాల్సి ఉందని అన్నారు. కేంద్ర రవాణా, ప్రధాన రహదారుల శాఖ రాష్ట్రాధికారులకు పలుమార్లు లేఖలు రాసినా ఇప్పటివరకు 904 హెక్టార్లు మాత్రమే సేకరణ జరిగిందని కిషన్ రెడ్డి తమ లేఖలో వివరించారు. మిగతా స్థలాలను సేకరించి ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసేందుకు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

DESK

## IPL CRICKET

ఐపీఎల్ T20 క్రికెట్‌లో ఈ సాయంత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించిన గుజరాత్ జట్టు పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. మరోవైపు నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించిన హైదరాబాద్ జట్టు పట్టిక చివరి స్థానంలో ఉంది

NSD

**WEATHER**

తెలంగాణలో రానున్న 6 రోజుల్లో అనేక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబా బాద్, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవవచ్చు. ఆ తర్వాత మూడు రోజులు ఉష్ణోగ్రత క్రమంగా 2-3 డిగ్రీలు పెరగవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది.

DESK

**UTTAM KUMAR**

కృష్ణా జలాల వివాదం పై తెలంగాణ తరపున బలంగా వాదించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ రోజు జలసౌధ లో ఆయన నీటి పారుదల శాఖ అధికారులు, న్యాయవాదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రం తరపున వాదించే న్యాయవాదులకు పూర్తి సహకారం అందిస్తామని, కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకం పై ట్రిబ్యునల్ విచారణకు తాను స్వయంగా హాజరవుతానని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జల వివాద విచారణ పూర్వాపరాలను గురించి అధికారులు మంత్రికి వివరించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరిగే విచారణ కోసం సంసిద్ధత పై కూడా చర్చ జరిగింది.

MSL

**ADD SRIRAMANAVAMI**

భద్రాచలం తరువాత రెండవ అతి పెద్ద దేవస్థానమైన కరీంనగర్ జిల్లా, ఇల్లందకుంట లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో సీతారామ కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PTC-Karimnagar

## Sobha Yatra

భాగ్యనగర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా హైదరాబాద్ లో శోభాయాత్ర ప్రశాంతంగా సాగుతోంది. సీతారాం బాగ్ ఆలయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ఉదయం ప్రత్యేక పూజలు చేసి, శోభాయాత్రను ప్రారంభించారు. ప్రధాన యాత్ర ముందుకు సాగుతుండగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రలు అందులో కలిశాయి. మల్లేపల్లి, ఆగాపూర, బోయిగూడ, పురానా పూల్, జుమ్మేరాత్ బజార్, ధూల్ పేట్, అఫ్జల్ గంజ్ జంక్షన్, పుత్లీబౌలీ తదితర ప్రాంతాల మీదుగా సాగి సుల్తాన్ బజార్ లోని హనుమాన్ టేక్డీ వద్ద ముగుస్తుంది. పోలీసులు వాహనాల రాకపోకలను మళ్ళిస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

MSL

## JITENDRA SINGH (MUST)

హైదరాబాద్ కు చెందిన సిఎస్ఐఆర్ పరిధిలోని సంస్థలు ఔషధ ఆవిష్కరణ, జెన్యు సంబంధిత నిర్ధారణలు, తక్కువ ఖర్చుతో కూడిన మందుల ముడి పదార్థాలు అందించడంలో ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నాయని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత దశాబ్ద కాలంగా అందిస్తున్న ప్రోత్సాహంతో హైదరాబాద్ లోని సిఎస్ఐఆర్ ప్రయోగశాలల పురోగతి  పై ఆయన సమీక్షించారు. ఐఐసిటి, ఎన్ జి ఆర్ ఐ సంస్థల సంచాలకులు సమావేశంలో పాల్గొన్నారు.

MSM



**RAM NAVAMI**: Sri Ram Navami was celebrated with religious fervor and enthusiasm across Telangana today. The festival marks the birth of Lord Rama, the seventh incarnation of Lord Vishnu. Ram Navami is celebrated on the ninth day of the Chaitra month. On this auspicious occasion, the celestial wedding (Sitarama Kalyanam) was performed, celebrating the divine union of Lord Rama, an incarnation of Lord Vishnu, and Goddess Sita. The day began with early morning rituals such as Thiruvaradhana, Mangala Sasanam, and Abhishekam in the main

temple. The celestial wedding ceremony was conducted during the Abhijit Lagna at 1200 hours, followed by the vibrant Talambralu event. The wedding, which lasted from 1000 hours to 1230 hours, was witnessed by thousands of devotees at the stadium and lakhs more via live television broadcasts across the country. Telangana Chief Minister Revanth Reddy, along with his wife, offered silk clothes and Mutyala Talambralu to the deities on behalf of the state government-a tradition upheld since the time of Bhakta Ramadasu. Tirumala-Tirupati Devasthanams (TTD) Chairman B R Naidu also presented silk clothes on behalf of TTD. Telangana Deputy Chief Minister Bhatti Vikramarka Mallu, Revenue Minister Ponguleti Srinivas Reddy couple, Endowment Minister Konda Sureakha couple, Chief Secretary Shanthi Kumari and others were present on the occasion.(PTC-BKGM)---18

**CM-MEAL**: Telangana Chief Minister Revanth Reddy today visited Tallagommuru village in Burgampadu Mandal of Bhadradri Kothagudem district and had lunch at a beneficiary B. Srinivas's house, prepared using the fine rice supplied free of cost by the state government. The Chief Minister shared the meal with the family and interacted with them about their welfare. He enquiring about the quality and usefulness of the ration being provided. The Chief Minister also checked whether the family was availing of the 200 units of free electricity and the Rs 500 subsidised gas cylinder schemes. (PTC-BKGM)---8
---26



**LAC**: Majlis-e-Ittehadul Muslimeen (AIMIM) and the Bharatiya Janata Party (BJP) are locked in a direct fight for the Hyderabad Local Authorities Constituency (LAC) seat of Telangana Legislative Council, scheduled to be held on 23rd of this month. With both the ruling Congress and main opposition Bharat Rashtra Samithi (BRS) having decided to stay away, the contest will be between the AIMIM and the BJP. AIMIM's Mirza Riyaz Ul Hasan Effendi will take on N. Gautham Rao of the BJP in the first direct fight between the two in the Hyderabad LAC. The electorate for Hyderabad LAC consists of 110 voters, including corporators, MLAs, and MPs. The AIMIM has the majority with 49 votes, followed by the BRS with 25 and the BJP with 22. The Congress party has 14 votes.(DESK)—10

**KISHAN – LETTER**: Union Coal and Mines minister G Kishan Reddy has written to Telangana Chief Minister Revanth Reddy, requesting expedited land acquisition for national highway projects in the state. In his letter, Kishan Reddy

highlighted that since Telangana's formation, the central government has constructed 2,500 kilometers of national highways in the state. Additionally, another 2,500 kilometers of highway projects are in various stages of development, he stated. The minister emphasized the need for land acquisition to facilitate the construction of 16 national highway projects spanning 691.52 kilometers, excluding the Regional Ring Road (RRR). These projects have an estimated cost of Rs 12,619.27 crore and require 1,550.529 hectares of land. However, only 904.097 hectares have been acquired so far despite repeated communications from the Ministry of Road Transport and Highways to state officials, he said. Kishan Reddy urged chief minister Revanth Reddy to personally intervene and ensure timely acquisition of the remaining land to prevent delays in project completion.(DESK)-14

----52



**PRL**: Telangana Government has decided to resume the works on the Palamuru-Rangareddy Lift Irrigation Scheme, which have remained on the back burner for the last one and a half year. Irrigation Minister Uttam Kumar Reddy made it clear to officials that works on the Karivena Reservoir and Package III canal between Narlapur and Yedula reservoirs of the project would commence immediately. The Minister wanted officials to ensure their completion by October 2025. The completion of Narlapur, Yedula, Vattem and Karivena reservoirs would facilitate storage of approximately 50 TMC of water by December 2025 benefiting the water starved region. Additionally, Rs 262 crore has been allocated to TRANSCO for establishing 400 KV substations at Narlapur, Yedula, and Vattem pumping stations. A trial run for pump operations has been scheduled for July 2025.(DESK)-11

**BJP**: The 45th BJP Foundation Day was celebrated today across the state. Union Coal mines Minister and Telangana State BJP President G Kishan Reddy today hoisted the BJP flag at the party office in Hyderabad to mark the party's Foundation Day. Speaking on the occasion, he said party local committees are participating in the 45th Foundation Day of the party and all workers are going to celebrate till 14th of this month. He said every worker will hoist the party flag at their home and participate in the Swachh Bharat Abhiyan. The State President said, party workers will work to bring the BJP to power in Telangana. Reddy said the only party that can save Telangana people from the misrule, is the BJP. Rajya Sabha Member Dr Lakshman, Member of Parliament K Vishweshwar Reddy and other senior leaders were present on the occasion. On the occasion of BJP's

Foundation Day, Union Minister of State for Home Affairs Bandi Sanjay hoisted the flag at the district party office in Karimnagar. He said that it is the strength of nationalistic ideology and strong principles that has brought the BJP to its current stature. On the occasion of BJP's Foundation Day, the party's National Vice President and Member of Parliament D.K. Aruna hoisted the flag at the party office in Mahbubnagar. Speaking on the occasion, Aruna alleged that in the wake of the Wakf Amendment Bill being passed in Parliament, the Congress party is trying to create unnecessary misconceptions among the minorities.(MSL/ PTC-KNR/MBNGR)---20



**IPL CRICKET**: In IPL T20 Cricket, Sunrisers Hyderabad will face Gujarat Titans in Hyderabad this evening. The match is scheduled to begin at 7:30 PM at Rajiv Gandhi International Stadium in Hyderabad. Gujarat, with two wins from three matches, stands third in the points table, while Hyderabad, with just one win from four matches is at the bottom of the table and desperate to halt a three-match losing streak.(NSD)--5

**WEATHER**: Light to moderate rain or thundershowers are likely to occur at isolated places across Telangana during next six days, the Meteorological Centre said today. It has stated that there is a possibility of rain accompanied by thunder and lightning tomorrow and the day after in the districts of Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Mahabubabad, Suryapet, Warangal, Hanamkonda, and Jangaon. Maximum temperatures are likely to gradually rise by 2 to 3 degrees Celsius over the next three days, it added. (DESK)---7

**NREG**: Asifabad Municipality Employment Guarantee Workers' Union President Garigala Padma has requested that employment guarantee work be reinstated. She expressed her anguish that despite holding protests and road blockades demanding work, the authorities have not responded. She stated that even though they have been working for 19 years, their job cards were cancelled due to the municipality's reorganization. She urged that their job cards be transferred from the municipality's jurisdiction to that of Rajampet. PTC (ASFB)--7
---102

**UTTAR KUMAR**: In a significant move to strengthen Telangana's legal position in the Krishna water-sharing dispute, Irrigation and Civil Supplies Minister Capt. N Uttam Kumar Reddy held an extensive review meeting with the legal and irrigation teams today. The Minister assured that the Telangana Government would provide all possible support to the legal team representing the State and asserted that he would personally attend the proceedings of the Krishna Water Disputes Tribunal-II (KWDT-II) whenever matters related to Krishna and Godavari rivers come up for hearing. The meeting, held at Jala Soudha in Hyderabad, was attended by senior advocates, irrigation officials, and legal consultants, including the Advisor to the Telangana Government for the Irrigation Department, Adityanath Das. Senior counsel CS Vaidyanathan, who is leading Telangana's legal team, and other lawyers briefed the Minister on the arguments presented before the Tribunal during the detailed sessions held on April 5 and 6. The discussions covered Telangana's core claims, the current legal status, and preparations for the upcoming hearings scheduled on April 15, 16, and 17. Uttam Kumar Reddy highlighted that Telangana's case is not just about statistics but also about justice and the State's right to develop its irrigation infrastructure without facing arbitrary constraints. He directed officials to ensure seamless support for the legal team and the tribunal work, including data collation, on-ground inputs, and legal drafting. (MSL)—19

**ADD SRIRAMANAVAMI**: The grand Kalyana Mahotsavam (celestial wedding) of Lord Sri Sitarama Chandra Swamy was celebrated with great splendor at the Sri Sitarama Chandra Swamy temple in Ellandakunta, Karimnagar district. As it is the second largest Kalyana Mahotsavam after Bhadrachalam, devotees gathered in large numbers not only from all corners of the district but also from various other regions to witness the event. (PTC-KNR)---5
----126



**SOBHA YATRA**: On the occasion of Sri Rama Navami, a peaceful Shobha Yatra is being held in Hyderabad under the auspices of the Bhagyanagar Utsav Samiti. The yatra was flagged off by Governor Jishnu Dev Varma after special prayers were performed at the Seetarambagh temple in the morning. As the main procession moves forward, it is being joined by other yatras from various locations along the route. Thousands of devotees chanting "Jai Sri Ram" are participating in the procession as it passes through areas like Mallepally, Aghapura, Bhoiguda, Purana Pul, Jummeraat Bazaar, Dhoolpet, Afzalgunj Junction, and Putlibowli.

Covering over six kilometers, the yatra will conclude this evening at Hanuman Tekdi in Sultan Bazaar. Police have made elaborate security arrangements for the event, and traffic restrictions have been imposed along the procession route.(MSL)--11

**HEADLINES**

1. Irrigation Minister Uttam Kumar Reddy today said that we would personally attend the proceedings of Krishna water disputes tribunal and directed officials to extend seemed support for the legal team on ground inputs
2. Union Minister Kishan Reddy asked Chief Minister Revanth Reddy to expedit land acquisition for national highway projects in the state
3. Union Minister of State (Independent Charge) for Science and Technology Jitendra Singh said that Hyderabad based CSIR institutes playing pivotal role in drug discovery and genetic diagnostics
4. Sriramanavami was celebrated with religious fervor and Chief Minister Revanth Reddy attended Seetarama Kalyanam at Bhadrachalam

**ORDER:-**UTTAM KUMAR – KISHAN LETTER – SRIRAMA NAVAMI – ADD SRIRAMANAVAMI – SOBHA YATRA

**----BREAK----**

CM MEAL – BJP – IPL – WEATHER – NREG - LAC – PRL - OTHER ITEMS IF ANY….



**JITENDRA SINGH: (MUST)**

Union Minister of State (Independent Charge) for Science and Technology Jitendra Singh has lauded Hyderabad based CSIR Institutes Pivotal role in Drug Discovery and Genetic diagnostics and developing cost effective active pharmaceutical ingredients. He reviewed the recent work outcomes of Hyderabad based CSIR labs particularly after the personal impetus and patronage provided by Prime Minister Narendra Modi over last one decade. Directors of 3 premier CSIR laboratories based in Hyderabad – CSIR –IICT, CSIR-NGRI, CSIR-CCMB attended the meeting. Dr. Jitendra Singh emphasized the importance of science based solutions for national development especially in addressing societal challenges and promoting sustainability. He said that Hyderabad has emerged has a thriving ecosystem for scientific research, innovation and entrepreneurship. 11